# రమ్యభారతి

సాహిత్య త్రైమాస పత్రిక

ఆగస్ట్- అక్టోబర్ 2017 వెల.రూ.10/-



❊ పుస్తక పరిచయ విశేష సంచిక

# రమ్యభారతి
సాహిత్య త్రైమాసపత్రిక

సంపాదకుడు :
**చలపాక ప్రకాష్**

గౌరవ సంపాదకులు :
**సోమేపల్లి వెంకట సుబ్బయ్య**

గౌరవ సలహాదారులు:
**వేముల హజరత్తయ్యగుప్త**

సంవత్సర చందా : రూ. **40/-** | జీవిత చందా. రూ. 1000/-



రచనలు పంపవలసిన చిరునామా :
సంపాదకుడు, 'రమ్యభారతి' సాహిత్య త్రైమాసపత్రిక,
పి.బి.నెం.5, 11-57/1-32 రెండవ అంతస్తు, జె.ఆర్. కాంప్లెక్స్, రజక వీధి,
విజయవాడ-520 001. ఫోన్ : 92474 75975
Email: ramyabharati_quarterly@yahoo.co.in



సంపుటి: 14 సంచిక: 3
ఆగస్ట్- అక్టోబర్ 2017


## విషయసూచిక...


మీతో ఓ నిముషం ........................................ 4
ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం నూతన కార్యవర్గం ........................ 5
ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం వారి 'కథల బడి' ........................ 6
'మాకు మేమే' పుస్తక పరిచయం ........................ 11
ముల్లు (చిన్న కథ)............. కోపూరి పుష్పాదేవి ........................ 12
సమీక్ష ........................(శీర్షిక)........................13
కొత్త ఆవిష్కరణలు ........................ (శీర్షిక) ........................17
సభలు- సమావేశాలు ........................18
పూ దండనలు ( కవిత) .................. యల్. రాజాగణేష్ ........................19
అర్హత (కథ) ........................కె.వి.లక్ష్మణరావు ........................ 20
సభలు-సమావేశాలు ........................23
అభిరుచి ........................ (శీర్షిక) ........................24
సాహిత్య వార్తలు ........................ 26
నానీల్లో బైబిల్ (పుస్తక పరియం) .......... ఘంటా విజయకుమార్ ........................ 27
నేను సైతం ........................ (శీర్షిక) ........................28
పుస్తక ప్రచురణకర్తలు విధిగా పాటించవలసిన ప్రాథమిక కర్తవ్యాలు (ప్రత్యేకం)....................29
లేఖాభారతి ........................31
విశ్వంబరకు జోహార్లు (కవిత) ........................ 36
కవితలు ........................ 38, 39


ఇంకా మధ్య మధ్యలో కవితలు, నానీలు, పుస్తక పరిచయాలు, సభలు- సమావేశాల చిత్రాలు

ముఖచిత్రం:
**ఊహలకు 'రెక్క'లొస్తే....? రచనగా సాక్షాత్కారం!**

# కొత్త రచయితల రాకతో ఉపయుక్తం...విజయవంతం-కథలబడి

**ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో గుంటూరులో జరిగిన కథారచనా శిక్షణాశిబిరం**




ప్రారంభ సభలో అధ్యక్షోపన్యాసం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య. చిత్రంలో డా॥ వేదగిరి రాంబాబు, విహారి, బి.హనుమారెడ్డి, పెనుగొండ లక్ష్మీనారాయణ, పి.చంద్రశేఖర్ ఆజాద్, ఎస్.వి.రామశాస్త్రి ఉన్నారు.

**కథ** రాయాలని తపనపడే నవతరం రచయితలకు ఒక దిశానిర్దేశాన్ని చేసేందుకే కథారచనా శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షుడు సోమేపల్లి వెంకటసుబ్బయ్య అన్నారు. గుంటూరు-జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జులై 30వ తేదీ ఆదివారం కథా రచనా శిక్షణాశిబిరం రెండు సదస్సులుగా జరిగింది. ఈ శిబిరానికి అధ్యక్షత వహించిన వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ- భవిష్యత్తులో తెలుగు సాహిత్యంలోని ఇతర ప్రక్రియలపై కూడా శిక్షణ శిబిరాలను తమ సంఘం ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రస్తుతం చాలామంది యువత కథారచనపై మొగ్గుచూపుతున్న వారికి సరైన రచన ఎలా చేయాలో తెలియని సందిగ్ధస్థితిని మా సంఘం గమనించిందని, ఆ సందిగ్ధాన్ని పోగొట్టటానికే ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు.

**సూక్తి: రెక్కలు లేని ఊహలు- రెక్కలున్న పక్షుల్ని ఓడిస్తాయి**

# రేపటి తరమై వస్తున్నామంటూన్న 'మాకు మేమే'




**మాకు మేమే** మహారాష్ట్ర తెలుగు రచయితల కవితలు, కథల సంగ్రహం, ప్రచురణ: ది బొంబాయి ఆంధ్రమహాసభ అండ్ జింఖానా; సంపాదకత్వం: సంగెవేని రవీంద్ర; పుటలు: 136; వెల:రూ. 150/-; ప్రతులకు: ది బొంబాయి ఆంధ్ర మహాసభ అండ్ జింఖానా, 10-సి, లకంసి నప్పు రోడ్, దాదార్ (ఈస్ట్), ముంబాయి- 400 014

**బొం**బాయిలోని కొందరు కవులు, రచయితలు శ్రీ హేమళంబి నామ సంవత్సర ఉగాది 2017 సందర్భంగా రచించి వెలువరించిన సంకలనమే ఈ 'మాకు మేమే'. ఇందులో ఇద్దరు ప్రముఖ రచయితలవి తప్పించి మిగతా రచనలన్నీ కొత్తగా కలం పట్టిన వారివే. అది వారి రచనల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. మొత్తం 'కవితలు' అని అనలేం కానీ, కొన్ని మంచి భావాలున్నాయి. కొన్ని వచన రూపాలున్నాయి. మరికొన్ని పద్యాలు, గజళ్ళు, ఒకటేమిటి... అన్ని రకాల ఈ కవితా శైలి, రచనల్లో శిల్పం ఈ 41 మంది కవులు, 8 మంది కథకుల సంకలనంలో చూస్తాం.

'అనగనగా ఒక అలవాటు' శీర్షికలో ఆడెపు రాసిన కవితలో 'ఉత్తరం' వల్ల పొందే ఆనంద, అనుభూతుల్ని రుచి చూపిస్తే, 'ఆంధ్ర మహాసభ' యొక్క గొప్పతనాన్ని చంద్రశేఖర్ చక్కగా వివరించారు. 'అలా ఉంది' గుర్రం శ్రీనివాస్ కవితలో ఆవేదన ఉంది. వలస కూలి బ్రతుకుల్లో 'ముద్దబంతులు' అందాల్ని గాజుల నర్సారెడ్డి, 'కాటికాపరి' బంధాల్ని గుబ్బల శ్రీనివాస్, గెద్దాడ విజయలక్ష్మి 'ప్రవాసులము' అంటూ వారి బాధల్ని, సుమాంజలి అవధూత అన్వేషణ విశ్లేషణ, ఆనందం ఆహ్లాదం 'కవిత్వం' అంటూ కొత్తగా కలం పట్టిన విజయదుర్గ 'కవితాత్మ', ఇలా అనేక కొత్తకలాలు తమలోని సృజనాత్మకతను వెలికితీసుకుంటూ 'మాకు మేమే' అని ఎలుగెత్తి చాటుతుంటే... నిజంగా తెలుగు సాహిత్యరంగం పులకించిపోదా...! శైలిలో తేడాలుండవచ్చు, వస్తు సేకరణలో భేదాలుండవచ్చు. కాని కవిత్వం రాయాలనే తలంపు కలగడం నేటి పరిస్థితుల్లో ఎంతో అభినందించి ఆధరించతగ్గ విషయం. భవిషత్తులో సాహిత్యరంగం ఏమైపోతుందో అని ఆవేదన చెందేవారికి కొంత ఊరటని, ధైర్యాన్ని కల్పించే 'మాకు మేమే' అంటూ కొత్తతరం బొంబాయి వీధుల్లో తెలుగు నేలే కాదు, యావత్ దేశం మొత్తంలో తెలుగు సాహితీవేత్తలను తట్టిలేపే సందర్భమిది. వెలికితీస్తే ఒక్క బొంబాయిలోనే ఇంతమంది కొత్త కలాలుంటే, ప్రయత్నిస్తే దేశం మొత్తంలో ఎన్ని కొత్తకలాలు రేపటితరానికి తయారు అవుతాయో కదా! ఇలాంటి రేపటి తరానికి బెంగేం లేదని నిరూపించే ప్రయత్నం చేసిన 'ది బొంబాయి ఆంధ్ర మహా సభ అండ్ జింఖానా' కార్యవర్గాన్ని ప్రతి సాహితీవేత్తా అభినందించి తీరక తప్పదు. - చప్ర

**వార్త: అక్టోబర్ 13న కాకినాడలో ఆస్వాదన సాహితీ సమితి ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత డా॥ జి.వి.పూర్ణచంద్ నవల 'చిగురులు వేసిన కలలు' ఆవిష్కరణ సభ జరిగింది.**

**చిన్న కథ**

# ముల్లు

**- కోపూరి పుష్పాదేవి**

అంతా చిందర వందరగా ఉన్నదని అనఘ బీరువా సర్దుతోంది అరవింద. ఇంత చదువు చదివి మంచి ఉద్యోగం చేస్తున్నా బీరువా సర్దుకోవడం కూడా రాదు ఈ మహారాణికి. కూతురిని మనసులోనే ముద్దుగా విసుక్కుంది అరవింద.

ఒక అరలో అనఘ చిన్నప్పటి గౌనులు కూడా ఉన్నాయి. అవి బయటికి తియ్యగానే కూతురు బోర్ల పడటం, పాకటం, బుడిబుడి అడుగులు వెయ్యటం... ఆమె పసితనపు మధుర జ్ఞాపకాలన్నీ మనసును చుట్టు ముట్టాయి అరవిందకు. ఆమె మనసు తేనె ఊటలో స్నానం చేసింది.



బంగారు బొమ్మ అనఘ తెలివైనది కూడా... అన్ని క్లాసుల్లోనూ ఫస్ట్ రాంకరే. అందుకే తాహతుకు మించినదైనా ఆమె కోరిన చదువు చెప్పించాము. ఇప్పుడు బీటెక్ పూర్తి చేసింది. క్యాంపస్ సెలక్షన్‌లో సీటీయస్‌లో ఉద్యోగం వచ్చింది. నాలుగు నెలలనుంచి చేస్తోంది.

మొదటి నెల జీతంతో నాకూ వాళ్ళ నాన్నకూ మంచి బట్టలు తెచ్చింది. అవి చూసుకుని ఆయన ప్రధానమంత్రి పదవి వచ్చినంతగా పొంగి పోయారు. రెండో నెలలో నాకోసం వాషింగ్ మిషన్ కొన్నది.

"అవునూ... తర్వాత రెండు నెలల జీతం నాకుగానీ, వాళ్ళ నాన్నకు గానీ ఇవ్వలేదు. ఏం చేసివుంటుంది?" అరవింద ఆలోచనలో పడింది.

ఇంతలో ఆమె దృష్టి పైఅరలో ఉన్న ఒక జ్యూయలరీ బాక్స్‌మీద పడింది. గబుక్కున తెరచి చూసింది. బంగారు స్ట్రాప్‌తో ఉన్న వాచి. తళతళా మెరుస్తున్న రాళ్ళతో చాలా చాలా అందంగా ఉంది. మెరిసిపోతోంది.

"ఎప్పుడు కొనుక్కుంది ఈ వాచీ..? పోనీ ఇలా కొనుక్కున్నానని మాకు చూపించను కూడా లేదు. చెప్తే వద్దంటామా? చూపిస్తే సంతోషపడమా...?" అరవింద మనసు చిన్నబోయింది.

వెంటనే ఒక ఆలోచన మనసును ముల్లులా పొడిచింది. "మొన్నీమధ్య తను కొనుక్కున్న నక్లేస్ అత్తగారికి చూపించిందా..?" ❁

**వార్త:** అక్టోబర్ 8న విజయవాడలో మల్లెతీగ సాహితీ వేదిక ఆధ్వర్యంలో ప్రభాకర్ జైన్ నవల 'సినీవాలి'పై సమీక్షా సమావేశం, ప్రముఖులకు సినీవాలి పురస్కారాల కార్యక్రమం ఘనంగా జరిగింది.

కథ

# అర్హత

- కె.వి.లక్ష్మణరావు
9014659041

అప్పుడే అతని సెల్‌కు మెసేజ్ వచ్చింది. దాని సారాంశం ఒక్కటే- ఈసారి కూడా అతను జాబ్‌కు సెలక్ట్ కాలేదని సారీ చెబుతూ...

అతను తన పేరు కంటే, ఎక్కువైన పేరు మోసిన డిగ్రీలు చదివాడు. అతని జాతకం కలిసి రాకనో, దురదృష్టమోగానీ, ఇప్పటికీ అతను చిరుద్యోగమైనా దక్కని నిరుద్యోగి.

దీనంగానున్న అతని వదనం చూసి అమ్మ గ్రహించింది- ఈసారి కూడా వాడికి ఉద్యోగం రాలేదని. వేడి నిట్టూర్పు విడిచి, వంటింట్లోకి వెళ్ళి వంట పనిలో పడింది. అతను అరుగుమీదే కూర్చుండిపోయాడు- బాధలకు బ్యాడ్‌లక్‌కూ కేరాఫ్ అడ్రస్ అన్నట్లుగా.

కొన్ని రోజులకు మరో మెసేజ్ వచ్చింది. దీని సారాంశం ఉద్యోగం దక్కలేదని కాదు- ఇంటర్వ్యూకు రమ్మనమని.

అతను లేచాడు. అద్దంలో తన వదనం చూసుకున్నాడు. మాసిన గెడ్డం, చెదిరిపోయిన జుట్టు... కళాకాంతులు కోల్పోయినట్లుగా తన ముఖం... శూన్యంలోకి దిగజారిపోతున్నాన్నా..? మనసులో అనుకున్నాడు.

మరో ఆలోచనకి తావివ్వకుండా లేచి అమ్మ కాళ్లకు దణ్ణం పెట్టాడు. ఇంటర్వ్యూ కెప్పుడు వెళ్ళినా అమ్మ ఆశీర్వాదం తీసుకోవడం అతనికున్న మంచి అలవాట్లలో ఒకటి.

అతని వదనం చూసి- అమ్మ అతనితో అంది- "రామం! ఇలాగే ఇంటర్వ్యూకు వెళతావా?"

అతను జీవంలేని చిన్న నవ్వు నవ్వాడు.

"అమ్మా! ఇది నాకు ఎన్నో ఇంటర్వ్యూ?"

ఆమె జవాబివ్వలేదు. అతని వంక అభావంగా చూసింది. లెక్క చెప్పలేక పక్కకు తిరిగింది. అతను అమ్మకేసి సూటిగా చూస్తూ- "చూసావమ్మా... నా ప్రశ్నకు జవాబు లేదు.. రాదు.. విసిగి వేసారిపోయానమ్మా... వస్తే వస్తుంది... లేకుంటే.. రాదు.. అయినా ఉద్యోగానికి అందం కాదు అర్హత ఉండాలి" అంటూ మొండిగా బయలుదేరుతుండగా-

ఆవిడ రామానికి ఊరడింపుగా- "రామం! నిరాశ వద్దురా... శూన్యంలోంచి ఆలోచనలు పుడతాయి... అన్ని ప్రయత్నాలూ విఫలం కావు... అమృతాన్వేషణలో ముందుగా హాలాహలం పుట్టిందని.. దేవదానవులు ప్రయత్నం విరమించలేదుగా. సఫలం అయ్యేంత వరకూ పోరాడి.. ప్రయత్నించాల్సిందే" అని ధైర్యం నూరిపోసింది.

ఇంటర్వ్యూకు లెక్కకుమించి అభ్యర్థులు వచ్చారు. కానీ రామానికి ఏ టెన్షనూ లేదు. అలెన్షన్‌గా ఉన్నాడు. ఎందుకంటే అతనికిది మొట్టమొదటి ఇంటర్వ్యూ కాదుగా.

పక్కనే పింక్‌షర్ట్, క్రీంకలర్ ఫ్యాంట్‌లో టక్ చేసి, షూ, టై పెట్టి దొరబాబులా ఉన్న ఒక వ్యక్తి వంక సూటిగా చూసాడు రామం. కానీ ఎంతో టెన్షన్ పడుతున్న అతనితో- "బ్రదర్! మీకిది ఫస్ట్ ఇంటర్వ్యూనా?" అడిగాడు రామం.

"అవున్సార్!" నుదిటిపై పట్టిన చిరు చెమటను తుడుస్తూ బదులిచ్చాడతను.

రామం చిన్నగా నవ్వి- "బ్రదర్! చిన్న సలహా" ఏమిటన్నట్లు ఆ వ్యక్తి రామం కేసి చూశాడు. ఉద్యోగం వస్తుందో, రాదోనన్న గ్యారంటీ లేనప్పుడు టెన్షన్ పడరాదు.. అనుభవంతో చెబుతున్నా.. ఒక్కోసారి అర్హతకన్నా అనుభవమే గొప్పగా అనిపిస్తుంది"

**వార్త : సెప్టెంబర్ 10న విజయవాడలో 'కవిత' 50వ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ జరిగింది.**

పుస్తక పరిచయం

# నానీల్లో 'బైబిల్'



**బైబిల్ నానీలు**
**రచన: కెజె రమేష్; పుటలు: 64; వెల: రూ.40/-; ప్రతులకు: కెజె రమేష్, టీచర్స్ స్ట్రీట్, నిర్మలానగర్ పోస్ట్, వినుకొండ- 522 647 గుంటూరు జిల్లా**

" దొంగల నడుమ/ క్రీస్తు ప్రభువు/ అవును మనసులు/ దోచినవాడు గదా!!" తెలుగు సాహిత్యంలో విశిష్ట ప్రక్రియగా సాగుతున్న 'నానీలు'. నాలుగు వ్యాఖ్యాలు అనంతర జీవన సందేశం. చిత్రంగా అన్పించిన ఈ కవితా ప్రక్రియ మంచి ఫలితాలు సాధిస్తుంది. నూతన ఆవిష్కరణకు అవకాశం కల్పిస్తుంది. లఘు (మిని) కవిత ఎంతటి సాహితీ విప్లవాన్ని తీసుకుని వచ్చిందో అంతటి జాగృతాన్ని 'నానీలు' తీసుకుని వచ్చాయి. నిజాలను అతివేగంగా ప్రజల మృదయాల్లోకి ఈ ప్రక్రియ చొప్పిస్తుంది. దాదాపుగా పాఠకున్ని మంచి లోతైన సందేశంతో కూడిన నానీ మరిచిపోనివ్వదు.

ప్రపంచంలో షుమారుగా వందకు పైగా దేశాల్లో 1600 భాషల్లో బైబిల్‌లోని అనేక వాస్తవికతకు దగ్గరగా ఉన్న వ్యాక్యాలను అనుసరించి వివిధ రూపాల్లో కవితా సాహిత్యం ప్రత్యేకించి అభ్యుదయ సాహిత్యం వెలువరిందంటే అతిశయోక్తిలేదు. వాస్తవానికి వాక్యం ప్రాధాన్యతను వివరిస్తూ అందుబాటులోకి వచ్చిన సజీవ సాహిత్య సుమహారం జీవ గ్రంథమైన బైబిల్... అటువంటి బైబిల్‌లోని కీలక ఘట్టాలను, వ్యక్తులను తక్కువ పదాలతో రూపొందిన వ్యాక్యాలతో అది నాలుగంటే నాలుగు వరుసల్లో వివరించే ప్రయత్నం చేసిన కెజె రమేష్, గతంలో ఆయన అనేక నానీలు రాసి వుండవచ్చు. అందుకు భిన్నంగా బైబిల్ నానీలు రచించాడు. "చేతిలో/ నిన్ను చెక్కుకున్నాడు/ మాటను నిలుపుకున్నాడు/ నీ చేయిని" "సృష్టికర్తకు/ వర్ణశాలలా/ హవ్వ ఎంత వింత/ రూపాంతరం కదా" వేదం ఎలా అయితే గ్రంథస్తం కాకుండానే మౌఖికంగా అందరిని ఆలోచింపచేసిందో నానీలు అంతే, మౌఖికంగా ఒకరి నుంచి ఒకరికి చేరుకుని హృదయాన్ని తట్టిలేపుతుంది. కెజె రమేష్ 'బైబిల్ నానీలు' ఆకట్టుకుంటున్నాయి. చదివిన తరువాత బైబిల్ ద్వారా పలు కీలకంశాలు వెలుగులోకి వస్తాయి. **- ఘంటా విజయకుమార్**

## గ్రంథకర్తలకు గమనిక

పుస్తక సమీక్షకు పంపే రచయితలు విధిగా రెండు ప్రతులు పంపాలి. ఒక్క ప్రతి మాత్రమే పంపినట్లయితే 'కొత్త ఆవిష్కరణలు'లో మాత్రమే ప్రచురించటం జరుగుతుంది. పాత సంపుటాలు సమీక్షించటం జరగదు. అలాగే పుస్తకానికి ఉండవల్సిన కనీస నియమం, సమీక్షకు నిలబడని పుస్తకాలను కూడా ఈ శీర్షికలోనే ప్రచురించడం జరుగుతుంది. **- సంపాదకుడు**

**వార్త: ఆగస్ట్ 26న విజయవాడలో 'కృష్ణా జిల్లా రచయితల సంఘం' ఆధ్వర్యంలో 'సినారె సాహిత్య వివేచన' గ్రంథావిష్కరణ సభ జరిగింది.**

## పుస్తక పరిచయం: కుటుంబ వ్యవస్థ యొక్క గొప్పతనాన్ని చాటిన

# 'ఏడడుగుల బంధం'




**జీ**వీఆర్.ఆరాధనా సంస్థ పేరు చెప్పగానే దాని అధినేత గుడిబండి వెంకటరెడ్డిగారి పేరు గుర్తొస్తుంది. సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహించే నిర్వాహకునిగా ఆయనకు ప్రత్యేక పేరుంది. అదీగాక గతంలో 'మా ఊరు', 'కూతురు' కవితా సంకలనాలు వెలువరిచి, ఎంతో ప్రయోజకత్వాన్ని, మరెంతో ఆ యా విషయాలకి ఎంతో ప్రాధాన్యతని కల్పించారు. ఆయనకు 75 ఏళ్ళు నిండి 76లో ప్రవేశిస్తున్న శుభ సందర్భంలో ఇప్పుడు ఆయన 76 మంది కవులతో 'ఏడడుగుల బంధం' పేరుతో మరో కవితా సంకలనం మనముందుంచారు.

అయినదానికీ కానిదానికి విడాకుల పేరుతో విచ్ఛిన్నమౌతున్న నేడు కుటుంబ వ్యవస్థ తీరును, ప్రమాద పరిస్థితులు కలిగున్న నేటి కాలంలో ఇటువంటి పుస్తకం రావల్సిన అవసరం ఎంతైనా ఉంది. కుటుంబ యొక్క గొప్పతనం, భార్యాభర్తల అనురాగం, ఆప్యాయత, జీవన మధురిమలు ఎన్నో ఈ సంకలనంలోని కవుల ద్వారా మరొకసారి నెమరువేసుకొనే అవకాశం ఏర్పాడింది. కొందరు బాగా రాసే కవులున్నారు. మరికొందరు చెప్పేది పూర్తి వచన రూపంలోనైనా తమకి కలిగిన అనుభూతులు, అనుభవాలు, ఆప్యాయతలు, బంధాలు, అనుబంధాలను సుభాషితాల రూపంలోనూ వల్లించారు. కుటుంబ వ్యవస్థ పటిష్టతకు భీజం వేసే విధంగా, మరింత బంధాలతో పెనవేసేది అనుబంధాలుగా కవితల మాలికలుగా అల్లి చూపారు.

ఆకుల రఘురామయ్య 'సామాజిక జీవన యజ్ఞం' అంటూ "సంసార యాత్రలో/ భార్య, భర్త అనే/ రెండుతాళ్ళు ముడిపడితే/ కలిగే ముడిపేరు సంతానం" అని అభివర్ణిస్తారు. ఎస్.ఎమ్.సుభాని 'ఒకటే హృదయస్పందన'లో "తనువులు వేరేగాని తలపులు ఒక్కటే/ అప్పుడప్పుడు అలకలూ, అభిప్రాయభేదాలు/ అద్దం మీద మరకల్లా.." అందంగా పడి వెనువెంటనే చెరిగిపోతాయంటారు. కె.రామమోహన్ 'అనురాగ శిఖరాలు'లో కుటుంబ వ్యవస్థలో "ఒకరు రక్షణ కవచమై నిలుస్తారు/ ఒకరు అనురాగ క్షేత్రమై సాగుతారు" భార్యాభర్తల పాత్రల స్వరూపాన్ని వివరిస్తారు. కోపూరి పుష్పాదేవి "ఆది దంపతులవలె/ ఆలూమగలుంటే/ బిడ్డలు గణేశులూ, షణ్ముఖులే అవుతారు/ భార్య తూర్పు, భర్త పడమర అయితే/ పిల్లలవుతారు ఉగ్రవాదులు, నరహంతకులు" అని హెచ్చరించగా, "నువ్వోసగం, నేనోసగం/ సగాలు కలిస్తేనే సంపూర్ణం/ అదే అపురూప సహజీవనం" అని ఝాన్సీ కె.వి.కుమారి వ్యక్తంచేస్తారు. తంగిరాల చక్రవర్తి ఏడడుగుల బంధం 'నిత్యజీవన కావ్యం' అంటూ "ఆలుమగలు వేసేది ఏడు అడుగులే/ అనుబంధాలు ఎల్లలెరుగనిది.../ వేసేది మూడుముళ్ళే- ఏలేది ముల్లోకాలు"

**వార్త: జూలై 31న గుంటూరులో 'సాహిత్య అకాడెమీ- అమరావతి సాహితీమిత్రులు' సంయుక్త ఆధ్వర్యంలో 'కుందుర్తి కవితా వైభవం' సదస్సు జరిగింది.**

కవిత

# ఓజోన్ పొరను రక్షిద్దాం

(సెప్టెంబర్ 16న 'ప్రపంచ ఓజోన్' రక్షణ దినోత్సవం సందర్భంగా...)

సర్వం సహా అని ఎవరన్నారోగానీ
ఎన్నో దారుణాలు, ఎన్నో దాడులు
జరిగినా నోరుమెదపని 'క్షమ'గా
సార్థక నామదేయం చేసుకొన్నావు తల్లీ...

ఎన్నో కోట్ల ఏళ్ళుగా ఎన్నో జీవులు నీపై పుట్టి
జీవన్మరణాలు పొందుతూనే ఉన్నాయి-
మనిషి మనుగడ కోసం ఆహార అన్వేషణలో
రాతియుగంలో పనిముట్ల కోసం
నల్లరాతిని అన్వేషించి... క్రమంగా
నదీతీరాల నాగరికతల్లో నడచి...
లోహయుగ ఆవిర్భావంతో
కొత్త పరికరాలను ఆవిష్కరించి...
అంచలంచలుగా ఆలోచనా సరళిలో
జీవన విధాన మార్పుల అన్వేషణే
విధ్వంసానికి బీజం వేసింది...

మనిషి కృత్యాలు, అకృత్యాలు, ఆశలు, అవస
రాలు పెరిగి
గృహపారిశ్రామిక అవసరాలకు
గొడ్డలి, రంపం, గడ్డపారలు, ప్రొక్లేనర్లతో..
స్వైరవిహారం చేసి భూమిని గాయపరుస్తూ...
పంటలపై రసాయనాలు చల్లేసి
ప్లాస్టిక్‌తో భూమిని కప్పేసి
సెల్‌టవర్లతో పాతేసి
జంతు చర్మ దంతాలు కోసం
జంతువులను మృగయా వినోదంతో వేటాడేసి
క్లోరోఫ్లోరో కార్బన్స్ గాలిలోకి వదిలేసి
గ్రీన్‌హౌస్ ఎఫెక్టులు
గ్లోబల్ వార్మింగ్‌లు
ఫ్యాక్టరీల వాహనాల
శబ్ధకాంతి జలవాయుభూత కాలుష్యపు
కోరలతో కాటేసి
'ట్రోపోస్పియర్' నుండి
'ఎక్సోస్పియర్' వరకు
పంచభూతాల్ని కలుషితం చేసి
పొగచూరిన ఆకాశపు ఎదను గాయపరచి
'ఓజోన్' పొరను చీల్చి చెండాడుతున్న
ఈ విధ్వంస రచనా పదఘట్టనలో
జీవవైవిధ్య వినాశనానికి నాందీపలికిన మనం
అంతులేని ఈ విశ్వంభర వ్యధకు
అగ్నిహోత్రం చేసి...
మృత్యు సంకల్పం చెప్పుకోవలసిన స్థితిని
రూపు మాపకపోతే-
పొంచివున్న పెనుముప్పుకు
ప్రతిఒక్కరు బాధ్యులై చేస్తున్న క్షమించరాని తప్పును
సరిదిద్దుకోవలసిన సమయం ఆసన్నమైంది
ఈ సమస్యల పరిష్కారం... మాటలతో సరికాదు
చేతలతోనే సాధ్యం...
అందుకే-
కాలుష్యపు నివారణోపాయలను అన్వేషిద్దాం!
అందుకు మొదటి అడుగేసి
మొక్కలునాటి మనం వనం చేస్తాం
ప్లాస్టిక్కుని త్యజిస్తాం-
గ్లోబల్ వార్మింగ్ నిర్మూలిద్దాం!
'ఓజోన్' పొరను రక్షిద్దాం!!
పచ్చదనం- పరిశుభ్రత పాటిద్దాం!!!
నాటే ప్రతిమొక్క రేపటి తరాల బ్రతుకుల్లో
పచ్చదనం నింపుతుందని ఆశిద్దాం!!!!

- కంచనపల్లి ద్వారకనాథ్
9985295605

వార్త: జూలై 31న విశాఖపట్నంలో 'భారతినిధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో బలివాడ కాంతారావు స్మారక జయంతి పురస్కార సభ జరిగింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ramyabharati+August+to+October+2017**

* * *